

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 02 మార్చి 2026 పేజీలు 10





# తింటే ఉంటామా?

నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు ● కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలవుతున్న ప్రజలు

**వి.కోట మేజర్ న్యూస్** వి.కోట పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు తినడం వల్ల ప్రజల ప్రాణాలుగాల్లో కలిసినట్లే. హోటళ్ల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు రసాయనాలు వాడుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, పానీపూరీ బండ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు నాసిరకం వస్తువులను..ఉపయోగించి ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. అల్లం, కారం పొడి, మసాలాలు నాణ్యతలేనివి వినియోగిస్తున్నారు.వండిన ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు రసాయనాలు వాడుతు న్నారు.తాజాగా కనిపించేందుకు కృత్రిమ రంగులు వినియోగిస్తున్నారు.ఇదంతా బాహాటంగానే జరిగిపోతున్నా ఆహార భద్రత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. హడావుడి తప్ప చర్యలు శూన్యం. ఆహార భద్రత అధికారులు కల్తీపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.హడావుడి చేయడం తప్ప చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆహార భద్రత అధికారిగా వచ్చిన కొత్తలో రెండ్రోజులు హోటళ్లలో, మాల్స్‌లో తనిఖీలు నిర్వహిస్తారు. తనిఖీలు చేసిన చోట్ల విక్రయిస్తున్న శాంపిల్స్ సేకరించారు. తదుపరి ఎలాంటి చర్యలు

మిగతా 5లో..




వారికి లక్షలు.. నగరపాలకకు పైసలు..

మున్సిపల్ అద్దె దుకాణాల వ్యవహారం..

బినామీలదే రాజ్యం...

పట్టించుకోని అధికారులు...

# దళారి దందా!

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో నడుస్తున్న మునిసిపల్ కాంప్లెక్స్ లలో అవినీతి విలయ తాండవం చేస్తోంది. నగరపాలక సంస్థ ఆదాయం కోసం ఏర్పాటుచేసిన ఈ దుకాణల కాంప్లెక్స్ పలుకుబడి కలిగిన వారి పాలిట కాసుల వర్షం కురిపిస్తోంది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ దుకాణాలకు సంబంధించి టెండర్లు ఆహ్వానించడం ఆ టెండర్లలో ప్రతి దుకాణానికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక రేటును ఫిక్స్ చేసి ఆ మేరకు ప్రతి దుకాణాన్ని టెండర్ లో పాల్గొని టెండర్ను దక్కించుకున్న సదరు టెండరుదారులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అగ్రిమెంట్ చేయించారు. టెండర్ దక్కించుకున్న సంబంధిత దుకాణ యాజమాని నగరపాలక సంస్థ నిబంధనల మేరకు దుకాణాన్ని నిర్వహించి ప్రతి మాసం అద్దె ను చెల్లించవలసి ఉంటుంది. అయితే దుకాణాన్ని

మిగతా 2లో..

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



వివరాలు 2లో



5 లో

## 16 కోర్టు భవనాల సముదాయానికి భూమి పూజ చేసిన భారత ప్రధాన న్యాయమూర్తి

*తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న 16 కోర్టు భవన సముదా యానికి ఆదివారం పునాదిరాయి వేశా రు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, భవన నిర్మాణాల ప్రదేశా నికి చేరుకున్న భారత ప్రధాన న్యాయ మూర్తికి ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.*



## తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

8 లో..





## మొదటిపేజీ తరువాయి

# దళారి దందా..!

దక్కించుకున్న దుకాణ యాజమాని తాను దుకాణాన్ని నిర్వహించకుండా నగరపాలక సంస్థ నిర్ణయించిన అద్దెకు రెట్టింపు గా తన ఇష్టానుసార బాడుగను అలాగే అడ్వాన్స్ ను నిర్ణయించి తన దుకాణాన్ని మరొక వ్యక్తికి అద్దెకు ఇవ్వడం తద్వారా అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. యజమానిగా వ్యాపారం చేయాల్సిన వ్యక్తి దళారిగా మారి బాడుగ దందా ద్వారా నెలకు లక్షలు గడిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి వ్యవహారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని నగరపాలక సంస్థ కాంప్లెక్స్ లలో జరుగుతూనే ఉన్నాయి. వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవలసిన అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో ప్రస్తుతం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో నడుస్తున్న కాంప్లెక్స్ లలో 80 శాతం మేరకు టెండర్ దక్కించుకున్న వారు కాకుండా ఇతరులు దుకాణాలను నిర్వహించుకుంటున్నారు. దుకాణాలే కాకుండా ఇతర ప్రైవేటు కార్యాలయాలు సైతం ఈ మున్సిపల్ కాంప్లెక్స్ లలో కొనసాగుతోంది. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయానికి కేవలం రెండు మీటర్ల దూరంలో ఉన్న ఏ ఎస్ ఎం కాంప్లెక్స్ లో 110 దుకాణాలు అలాగే ఎమ్మెస్సార్ సర్కిల్ వద్ద ఉన్న కార్పొరేషన్ కాంప్లెక్స్లో గల 50 దుకాణాలు తోపాటు స్థానిక గురునాథ థియేటర్ ఎదుట గల కాంప్లెక్స్ నందు 11 దుకాణాలు, కొండారెడ్డిపల్లి కూరగాయల మార్కెట్ సంబంధించి ఉన్న కాంప్లెక్స్లో 16, గిరింపేట పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట గల కాంప్లెక్స్ నందు ఆరు దుకాణాలు నడుస్తున్నాయి. వీటిలో ఏ ఒక్క సముదాయంలో కూడా నగరపాలక సంస్థ నిర్వహించిన టెండర్లు టెండర్ దక్కించుకున్న వ్యక్తి అక్కడ లేకపోవడం అతగాడు తమ పలుకుబడితో కొంతమంది అధికారుల పరోక్ష సహకారంతో లక్షల రూపాయల డిపాజిట్లు వసూలు చేసి వేల రూపాయల అద్దెను వసూలు చేసుకుంటున్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థకు నెలసరి చెల్లించవలసి బాడుగను సైతం చెల్లించడం లేదని తెలుస్తోంది. బాడగును నగరపాలక సంస్థ అధికారులు అడిగితే తమకు అండగా ఉన్న రాజకీయ నాయకుల వద్ద సిఫార్సు చేయించి నగరపాలక సంస్థకు రావలసిన ఆదాయాన్ని భారీ మొత్తంలో గండి పెడుతున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మున్సిపల్ కాంప్లెక్స్ లకు సంబంధించిన దుకాణ సముదాయాలలో స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో నగరపాలక సంస్థ కార్యాలయ కొత్త గేటు దూరంలో ఉన్న ఏ ఎస్ ఎం కాంప్లెక్స్ లో ఉన్న 110 దుకాణాలలో దుకాణాన్ని బట్టి నగరపాలక సంస్థ అధికారులు నెలసరి అద్దెను నిర్ణయించారు. క్రింది వరుసలో ఉన్న దుకాణా లకు నెలసరి బాడుగ కింద సుమారు 9000 రూపాయలు పై వరసలో ఉండే దుకాణాలకు సుమారు 6,500 రూపాయలను వీటితోపాటు గుడ్ విల్ క్రింద ఒక్కొక్క దుకాణానికి సుమారు 20వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు నిర్ణయిస్తారు. అలాగే సుమారు లక్ష రూపాయలకు సంబంధించి సాల్వెంట్స్ బాండ్ ను కూడా తీసుకోవడం జరుగుతుంది. అయితే ఈ సముదాయంలో దుకాణాలు దక్కించుకున్న టెండర్ దారుడు నగరపాలక సంస్థకు సంబంధించి చెల్లించవలసిన అన్నిటిని చెల్లించి తన పేరుపైన అగ్రిమెంట్ చేయించుకున్న తర్వాత తాను నిర్వహించకుండా రెట్టింపు బాడుగ లక్షల్లో అడ్వాన్సులను తీసుకొని ఇతరులకు అప్పగించడం వంటిది ఈ సముదాయంలో అత్యధికంగా ఉన్నాయి. అంతేకాకుండా సుమారు 20 సంవత్సరాలుగా ఇదే సముదాయంలో షాపును దక్కించుకున్న వ్యక్తులు కూడా నగరపాలక సంస్థకు లక్షల రూపాయల్లో బకాయి కూడా ఉన్నారు. నగర సంస్థ కు బకాయి ఉన్న వారు మాత్రం ఇతరులకు ఇచ్చిన వారి వద్ద నుండి నెలసరి బాడుగను ప్రతి ఏడాది 10 శాతం అధిక బాడుగను వసూలు చేసుకుంటూనే ఉన్నారు. నగరపాలక సంస్థ టెండర్దారునికి బాడుగను అగ్రిమెంట్ చేయించి ఇచ్చేటప్పుడు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అర్జను 10 శాతం నుండి 33 శాతం వరకు పెంచుదామని కండిషన్ ఉంచిన ఇప్పటివరకు అలాంటివి నామమాత్రము మాత్రమే జరగడంతో ఇప్పటికీ ఆ సముదాయంలో అక్రమంగా ఇతరులకు అద్దెకు ఇచ్చిన వారికి ఈ కాంప్లెక్స్ కాసులు కురిపిస్తూనే ఉన్నాయి. అదే రీతిలో ఎమ్మెస్సార్ మున్సిపల్ కాంప్లెక్స్ లో ఉన్న 50 దుకాణాలలో కూడా కేవలం ఐదో ఆరో షాపుల్లో నిజమైన టెండర్ దారుడు ఉన్నట్లు మిగిలిన వాళ్ళందరూ రెట్టింపు బాడుగను చెల్లించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కొండారెడ్డిపల్లి కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ బజారు వీధిలోని గురునాథ థియేటర్ ఎదుట గల కాంప్లెక్స్ గిరిపేటలోని పాత కలెక్టర్ కార్యాలయంలో ఇలాంటి తంతే కొనసాగుతోంది. నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న ఇన్ని దుకాణాలకు సంబంధించి ఇతరులు వ్యాపారాలు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఎన్నడు గాని తనిఖీలు చేసి నగరపాలక సంస్థకు బకాయిలపై వసూలు చేసినట్లు కనుచూపు మేరకు కనిపించకపోవడంతో ఈ కాంప్లెక్స్ ల ద్వారా సుమారు రెండు కోట్లకు రూపాయలకు పైగా నగరపాలక సంస్థకు రావలసి ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి మొండి బకాయిల వసూళ్ల కోసం గతంలో నామమాత్రంగా అధికారులు నోటీసులు జారీ చేసిన సమ్మతిత దుకాణ టెండర్ దారుడు స్పందించకపోవడంతో ఆ బకాయిని విడిచి మరొకరికి ఆ దుకాణాన్ని కేటాయించేందుకు టెండర్లు పిలుస్తారే గాని అతను బకాయి పడ్డ బకాయిని వసూలు చేయడంలో సంబంధిత సెక్షన్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు నగర ప్రజలకు అర్థం కావడం లేదు. కొంతమంది అధికారులు వసూళ్లకు వెళ్లినప్పుడు సంబంధిత దుకాణ ఒరిజినల్ యాజమాని ఇచ్చే ఆమ్యామ్యాలకు లొంగి బకాయిని వసూలు చేయకుండా వచ్చేస్తున్నట్లు కూడా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏది ఏమైనా నగరపాలక సంస్థ ఆదాయం కోసం ఏర్పాటు చేసిన ఈ నగరపాలక సంస్థ కాంప్లెక్స్ లలో లక్షల కొద్దీ బకాయిలు నగరపాలకు సంస్థకు వసూలు కావలసి ఉన్నది అనేది అక్షర సత్యం. అదేవిధంగా టెండర్ వ్యక్తి కాకుండా ఇతరులు ఈ కాంప్లెక్స్ లలో వ్యాపారాలు చేస్తున్నారన్న విషయం అక్షర సత్యం. దీనిపై సంబంధిత అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఘనంగా కుప్పం డిగ్రీ కళాశాల 16వ వార్షికోత్సవం






**కుప్పం, మేజర్న్యూస్ :** కుప్పం డిగ్రీ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీ.సీ నాగరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా వేదిక పై మాట్లాడిన అతిథులు కళాశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. గత 16 సంవత్సరాలుగా కళాశాల విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తూ మంచి ఫలితాలు సాధించిందని కొనియాడారు.నాక్ ప్రమాణాలతో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కళాశాల కృషి ప్రశంసనీయమని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ కళాశాల మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఏపీ లా సెట్ దరఖాస్తులకు గడువు పెంపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపీ లా సెట్, ఏపీ పీజీ లాసెట్ దరఖాస్తులు మార్చి 20 వరకు గడువు పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య సీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అపరాధ రుసుము తో ఏప్రిల్ 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, పరీక్ష మే నాలుగో తేదీన జరుగుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ను చూడొచ్చు అన్నారు.

## తడ ఎంపీడీవో శేఖర్ నాయక్కు తృటిలో తప్పిన ప్రమాదం

**తడ, మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట హోలీ క్రాస్ జంక్షన్ వద్ద ఆదివారం జాతీయ రహదారిపై తడ ఎంపీడీవో శేఖర్ నాయక్కు తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల మేరకు తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ సూళ్లూరుపేట నుండి తడవైపు తన సొంత కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్తుండగా పక్కనే వస్తున్న లారీ కారును ఢీకొన్నది ఈ ఘటనలో కారు డ్రైవర్ సైడ్ భాగం బాగా దెబ్బతిన్నప్పటికీ ఎంపీడీవో శేఖర్ నాయక్ కు ఎటువంటి గాయాలు కాలేదని ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించడంతో హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు ప్రమాదానికి గల కారణాలపై విచారిస్తున్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన ద్రాక్షాయిని..



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణం లోని కట్టకింద పాళ్యం కు చెందిన మణి మొదలియార్ అనారోగ్య కారణంగా 3 నెలల క్రితం మరణించడం జరిగింది. ఆకుటుంబంకు ఆర్థిక సహాయంగా మన రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా 85,000/- వేల రూపాయలు చెక్కునుమణి మొదలియార్ సతీమణి ఇందిరా, కుమారుడు శ్రీనివాసులు కు ద్రాక్షాయణి చేతుల మీదుగా చెక్కు ను అందివ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి టిడిపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్ రాయల్, నాగరాజ ఆచారి, శివ,జగదీష్,అఫ్రోజ్, నూర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నగరంలో జనసేన బలమైన నిర్మాణం చేపట్టాలి..

### - ఉద్యమి పార్టీ భవిష్యత్తుకు పునాది రాయి

### - తిరుపతిలో మంత్రి నాదెండ్ల మనోహర్





**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి ఇలాంటి ఆధ్యాత్మిక సంస్కృతిక నగరంలో జనసేన పార్టీ నిర్మాణానికి బలమైన శ్రీకారం చుట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో జనసేన పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ దిశా నిర్దేశ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం పార్టీ భవిష్యత్తుకు పునాదిరాయిగా నిలుస్తుంది అని చెప్పారు. సభ్యత్వం అనేది కేవలం నమోదు ప్రక్రియ కాదని అది పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావం ప్రజాసేవ పట్ల నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. ప్రజలు ఎక్కడికైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కారం మార్గంలోకి తీసుకెళ్లే రాజకీయ శక్తిగా జనసేన పార్టీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. నియోజకవర్గము నుండి మండల బూత్ స్థాయి వరకు ప్రతి కార్యకర్త తన నాయకత్వాన్ని పెంపొందించుకొని ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి,అరణి మదన్, శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయికుమార్, శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి సభ్యులు పగడాల మురళి, బాబ్జి, పలు నియోజకవర్గాల ఇన్చార్జులు పిఓసి సురేష్ నాయుడు, ప్రవీణ్, లావణ్య కుమార్ తోట కృష్ణయ్య, ఆకుల వనజ, రుయా హెచ్ డి ఎస్ నెంబర్ భునపల్లి మునస్వామి, పార్టీ నాయకులు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జస్టిస్ సూర్యకాంత్‌కు ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ను నేషనల్ లా స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సుందరరాజు సన్మానించారు. దామినేడు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న 16 కోర్టు సముదాయాలకు జస్టిస్ సూర్యకాంత్ పునాది రాయివేసి భూమి పూజ నిర్వహించి కాంప్లెక్స్ శిలాఫలకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను సుందర రాజు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.



## శ్రీ సత్య సాయి మందిరంలో టైలర్స్ డే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ముత్యాలమ్మ గుడిలో ఉన్న శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో టైలర్స్ డే దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా సుమారు 20 మంది టైలరింగ్ ని నేర్చుకుంటున్నారని సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమం అనంతరం టైలర్ మాస్టర్ ఎం సరితకు సంస్థ తరపున చిరు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాండురంగయ్య, కమిటీ సభ్యులు మురుగేషన్, సుబ్బయ్య ,లలితమ్మ, సుబ్బమ్మ , వరలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మన్ గురవారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువా రెడ్డి ఆదివారం శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం ను ఆకస్మికంగా సందర్శించినారు. రికార్డులు తనికిచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న చదవడం మా కిష్టం కార్యక్రమంలో పాల్గొన విద్యార్థులు పాఠకులుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో తలవంచి పుస్తకాలు చదివితే అవి భవిష్యతులో తలెత్తుకొని జీవించేలా చేస్తాయని పిల్లలు ప్రతి రోజు పాఠ్య పుస్తకాలు, గ్రంథాలయంలో విజ్ఞానాని పెంపొందించే పుస్తకాలు కూడా చదవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎ.హరిక్రిష్ణ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



## గౌనితిమ్మేపల్లిలో ఘనంగా మైలేరు పండుగ



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గౌనితిమేపల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం మైలేరు పండుగ ఘనంగా జరిగినది ప్రతి సంవత్సరం ముందు రోజు గంగమ్మ గుడిలో పూజలు చేసి మరుసటి రోజు ఎద్దుల పండుగను జరపడం ఇక్కడ సంప్రదాయం గా వస్తోంది ఈ మైలేరు పండుగలో పెద్ద ఎత్తున బహుమతులు ప్రకటించడంతో తమిళనాడు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఎద్దులు ఇక్కడకు వచ్చి పరుగుపందెంలో పాల్గొన్నాయి. కార్యనిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించడం వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మైలేరు పండుగ సజావుగా సాగింది.గెలుపొందిన ఎద్దులకు బహుమతులు అందించారు

## కంటి వైద్య శిబిరనికి అనూహ్య స్పందన

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మహాతీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నాగరాజు ( అమెరికా) వారి సహకారంతో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కంటి సమస్యలు ఉన్నవారు అధిక సంఖ్యలో వచ్చి పరిక్షలు నిర్వహించుకున్నారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారిని వైద్యుల సమక్షంలో కుప్పం పిఇఎస్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ నాగరాజు కు శిబిరానికి వచ్చిన వారు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహోతి ఫౌండేషన్ కార్యనిర్వాహకులు శ్రీనివాసులు, మునెప్ప, పిఇఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిని కలిసిన చిన్నా రాయల్



**పుంగనూరు, మేజర్ న్యూస్ :** ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా రెండు రోజులు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించి అనంతరం తిరుగు ప్రయాణంలో తిరుపతి చేరుకున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను ఆదివారం చిత్తూరు జిల్లా పిఓసి చిన్న రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# రిక్రియేషన్ క్లబ్ గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 11 వాణిజ్య సముదాయ గదులను శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. అనంతరం మరమతుల చేపట్టబడిన రిక్రియేషన్ క్లబ్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యులతో తనకున్న పాత జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ అధ్యక్షులు





ఆర్వీ బాలాజీ, క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు చిదంబరం బాబు, ట్రెజరర్ ఏరు గుత్తి బాలాజీ, చెంగారెడ్డి, సోమశేఖర్ గౌడ్, బిఆర్సి కుమార్, ప్రహ్లాద,లక్ష్మి పతి, భాస్కర్, కిషోర్, టీడీపీ నాయకులు కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా,రూపేష్, దీపిక కృష్ణ మూర్తి, మదన్, శ్రీధర్ భాస్కర్ యాదవ్, లాయర్ రెడ్డప్ప, రాంబాబు, లాయర్ మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం రెడ్డి, టి.కే షణ్ముగం, కౌన్సిలర్ నాగరాజు, మాజీ సర్పంచ్ మురళి, సోమశేఖర్ నాయుడు, మూర్తి, రెడ్డి శేఖర్, రిటైర్డ్ ఎస్ఐ రాజగోపాల్, భాస్కర్ రెడ్డి, సత్యన్న, గోపాల్ న్న, శంకర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త యనమందల గిరిబాబుకు ఇంటర్నేషనల్ అవార్డు




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన ప్రముఖ యువ వ్యాపార వేత్త,"నిత్యశ్రీ డిస్ట్రిబ్యూటర్స్" అధినేత యనమందల గిరి బాబు థాయిలాండ్ ఫార్మర్ డిప్యూటీ ప్రధాని చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మక "ఇంటర్నేషనల్ బిజినెస్ కాంక్లేవ్ ఆన్ గ్లోబల్ బిజినెస్ ఆపర్చునిటీస్" కార్యక్రమంలో మోస్ట్ రిలయబుల్ కంపెనీ లీడర్షిప్ అచీవర్స్ – 2026 ఇంటర్నేషనల్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ అవార్డును అందుకున్న వ్యక్తుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఈయన ఏకైక వ్యక్తి కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నతమైన క్వాలిటీ కలిగి ఉన్న వస్తువులను అందుబాటులో ఉండే ధరలతో బిల్డింగ్ నిర్మాణంలో ఉపయోగించే వివిధ రకాల వస్తువులను తమ నిత్య శ్రీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జిల్లాలోని వివిధ డీలర్లకు బిల్డింగ్ కాంట్రాక్టర్లకు,కస్టమర్లకు అందిస్తున్నామని..వీరందరి సహాయ సహకారాలతో ఈ అవార్డు తనకు రావడం జరిగిందన్నారు.



## శివయ్య సేవలో త్రిపుర ముఖ్యమంత్రి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆదివారం త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సహా కుటుంబ సమేతంగా ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనంనకు విచ్చేశారు. వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి టీ. బాపిరెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్లు గురప్ప శెట్టి, లక్ష్మమ్మ, ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను కలిసిన నరసింహ



**తడ, మేజర్ న్యూస్: తడ** మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు నరసింహ ఆదివారం వందమంది తెలుగు దేశం పార్టీ యూత్ నాయకు లతో కలిసి వెళ్లి సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ను గజమాల,శాలువాతో సత్కరించి, సన్మానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఎమ్మెల్యే డా" నెలవల విజయశ్రీ సారథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తడ మండల యూత్ అధ్యక్షులు నరసింహ తెలిపారు. తడ మండలంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం మండల అధ్యక్షుడు పూడి సెల్వం,బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, బొమ్మన పలని, సహాయ సహకారాలతో మండలంలోని యూత్ ను కలుపుకొని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నరసింహ తెలియజేశారు. 2029 లో మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మా అందరి మీద ఉందని తడ మండలంలో 2024లో పడ్డ ఓట్ల కన్నా 2029 లో భారీ మెజార్టీ ఓట్లు తెలుగుదేశం పార్టీకి పడేటట్లు తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఆయన వెంట తడ మండల యూత్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురాతన వేప చెట్టు నరికివేత

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణం ఆర్ సి పి స్కూల్ ప్రధాని రహదారి పక్కనే సాయి ఉపాధ్యాయ నగర్ మెయిన్ రోడ్డు దగ్గర ఎన్నో సంవత్స రాలుగా వేప చెట్టు ఉంది. ఈ వేప చెట్టు ఎంతోమందికి నీడనిచ్చేది. ఆ రోడ్డు మార్గాన పోతున్న ప్రయాణికులు చల్లగా ఉందని సేదదీరే వారు. శ్రీకాళహస్తి పట్టణం రియల్ ఎస్టేట్ దారులు చెట్టుపై కన్ను వేసి వేపచెట్టును రాత్రులలో నరికి వేశారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.





## పెరియవట్టు హత్య కేసులో ఉద్రిక్తిత

**– జాతీయ రహదారిపై బైఠాయించిన మృతుడి బంధువులు**

**తడ, మేజర్‌న్యూస్ :** తడ మండల పరిధిలోని పెరియవట్టు జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రభాకర్ హత్య కేసులో మృతుడి బంధువులు ఆదివారం జాతీయ రహదారిపై ఆందోళనకి దిగారు. నిందితుడు దినేష్ నుంచి తమకు ప్రాణహాని ఉందని అతన్ని వెంటనే అరెస్టు చేసి అతనితో పాటు స్నేహితులపై కూడా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై గ్రామస్తులు, మృతుని బంధువులు బైఠాయించడంతో ట్రాఫిక్ అంతరాయం సంఘటన స్థలానికి చేరుకుని వారికి సర్ది చెప్పినప్పటికీ గ్రామస్తులు కొంతసేపు పోలీసులకు వాగ్దానికి దిగారు అనంతరం నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు కడ ఎస్ఐ కొండపునాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి బంధువులతో చర్చించి త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు హైవే నుంచి పక్కకు వెళ్లి రోడ్డు పక్కన నిరసన కొనసాగిస్తున్నారు. అయితే పరిస్థితి మరింత ఉద్రిక్తమయ్యే పరిస్థితి ఉండడంతో పోలీసులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకునేందుకు పోలీస్ సిబ్బంది నిందితుడు కోసం గాలిస్తున్నట్లు నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు తెలిపారు.

## మత్స్యావతారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కళ్యాణ వేంకటరమణ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవములులో భాగంగా ఆరవ రోజు ఉదయం స్వామి వారు మత్స్యావతారంలో వేదనారాయణ స్వామి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై పురవీధులలో తిరుగుతూ భక్తులను కటాక్షించారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై కళ్యాణ వెంకటరమణ స్వామి వారు పురవీధులలో తిరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. వాహనం ముందు మంగళ వాయిద్యాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి భజనకోలాట బృందాలు భజన, కోలాటాలు, డప్పు వాయిద్యాలు, ఆలయంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ వారి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. పురవాసులు అడుగడుగున స్వామి వారికి కర్పూర హారతులు సమర్పించారు. ఆలయంలో ఉదయం సాయంత్రం అన్నప్రసాద వితరణ గావించారు. గోవింద నామాల పుస్తక ప్రతులను భక్తులకు



ఉచితంగా అందజేశారని ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు సోమవారం ఆలయంలో 11 గంటలకు శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : సాయి సేవాసమితి అధ్యక్షులు వెంకట రమణయ్య

**మల్లాంలో సాయి సేవాసమితి ఆధ్వర్యంలో 27వ రక్తదాన శిబిరం**







**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** రక్తదానం అనేది ప్రాణదానం లాంటిదని, దీన్ని అమ్మకం అనకుండా దానం అని అనటంలోనే దాని ప్రాధాన్యం తెలుస్తోందని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణ దాతలుగా మారవచ్చునని చిట్టమూరు మండలం మల్లాంకు చెందిన సాయి సేవా సమితి అధ్యక్షులు దర్శి వెంకటరమణయ్య అన్నారు.ఆదివారం సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మల్లాంలో 27వ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని అందించారు.సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 27 రక్తదాన శిబిరాలు నిర్వహించగా స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని అందించిన ప్రతి ఒక్కరిని అభినందించిన దర్శి వెంకట రమణయ్య ఆపద కాలంలో దాతలు ఇచ్చిన రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తం లేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాన శిబిరాలు ఒక వరం లాంటివని,రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా వరుసగా రక్తాన్ని అందిస్తున్న స్థానిక యువకులకు, సహకరిస్తున్న గ్రామస్తులకు, కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేస్తున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల హఠాన్మరణం పొందిన రక్తదాత షేక్ సలీంకు సాయి సేవా సమితి సభ్యులు నివాళులర్పించారు.సలీం జ్ఞాపకార్థం సోదరి షేక్ పర్వీన్ రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి పండ్ల రసం,పండ్లు, బిస్కెట్ ప్యాకెట్, వేరుశెనగ చిక్కీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేటకు చెందిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఏ కృష్ణవేణమ్మ వాకాడు ఎస్సీ కాలనీ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఉపాధ్యాయులు కే సురేష్ బాబుకు 100 జతల ఏకరూప దుస్తులను (యూనిఫారం) అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో పదిసార్లకు పైగా పలువురు వరసగా రక్తదానం చేసి మన్ననలు పొందారు. నోవా బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సాయి సేవా సమితి అధ్యక్షులు వెంకటరమణయ్య, కే.సురేష్‌లను మెమెంటోలు, శాలువాలతో సన్మానించి,సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కె.వెంకటరమణా రెడ్డి,ఎన్ రామమోహన్, కె.శ్రీనివాసులు,కె సురేష్, పి.సాయి, సిహెచ్.పార్థసారథి రెడ్డి, సిహెచ్.యుగంధర్ రెడ్డి, వి.రఘుపతి, ఈ.గోపి, పలువురు పాల్గొన్నారు.

## జెన్-జీ (యువత) లక్ష్యంగా సభ్యత్వం సాగించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజకీయాలంలోకి కొత్త తరం జెన్-జి (యువత) చేరిక లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగాలని సమీక్షలో నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాలలో భాగమైన గూడూరు నియోజకవర్గంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమీక్ష నిర్వహించారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధిం చి దిశా నిర్దేశం చేశారు.



ఈ సమావేశంలో గూడూరు నియోజకవర్గ పిఓసి కె మోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ ఉద్యమి సభ్యత్వం సాధక్‌లు ద్వార ముఖ్యంగా జెన్-జి యువతని పార్టీలో చేర్చాలని ప్రతి పంచాయతీలో గ్రామ గ్రామాన తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి పార్లమెంటుకు సంబంధించి ఏడు నియోజకవర్గాలు సమన్వయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు నవీన్, భాస్కర్, అక్బర్ కుమార్, మధు, సాయికిరణ్, గురుబాబు, సాయి కృష్ణ, మస్తాన్, శ్రీను, రవి మహేష్, సునీల్ పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**బైరెడ్డిపల్లి, మేజరన్యూస్:** మండల పరిధిలోని కమ్మనపల్లి పంచాయతీ జోగిండ్లు గ్రామ నివాసి నరసింహులు కుమారుడు మురళి (30)కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది బైరెడ్డిపల్లి పెద్ద చెరువులో పడి మృతి చెందడం జరిగినది. ఇతనికి గతంలో పెళ్లి అయినది. భార్యతో విడాకులు తీసుకున్న అనంతరం ఐదు రోజుల ముందు ఇచ్చాపురానికి చెందిన మహిళతో రెండో వివాహమైనది. బైరెడ్డిపల్లి మండల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పశుసంవర్ధక శాఖ ఏడీ భవనం కలేనా..?

**పశువైద్యశాలలోనే ఏడీ కార్యాలయం**
**పెచ్చులూడుతున్న పైకప్పు... విరిగిన కిటికీలు**
**వర్షం వస్తే నీరు లోపలికి**
**విలువైన మందులకు భద్రత కరువు**
**ఇరుకు గదులతో ఇక్కట్లు**
**ఏడి భవన వసతికి పలుమార్లు విన్నపం**
**ప్రభుత్వంపైనే ఆశలు**





**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం సొంత భవన వసతి లేకుండా అరాకొర వసతులున్న భవనంలో నడుస్తోంది. దాతల వితరణతో చాలా ఏళ్ల క్రితం వెదురుకుప్పం వసు వైద్యశాలకు భవనం నిర్మించి ఇచ్చారు. అయితే ఆ అరాకొర వసతుల భవనములో పశు వైద్యశాల నిర్వహణ కొనసాగింది. 15 ఏళ్ల క్రితం వెదురుకుప్పం పశువైద్యశాల స్థాయిని పెంచి ఏడి కార్యాలయంగా మార్చారు. కానీ భవన వసతి కల్పించలేదు. దీంతో అదే కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ ఏడి కార్యాలయం పనిచేస్తుంది.

**వసతులు లేని భవనంలోనే...** వెదురుకుప్పం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం వసతులు లేని భవనంలోనే కొనసాగుతోంది. ఈ భవనం కూడా అధ్వాన స్థితికి చేరుకుంది. పైకప్పు పెచ్చులూడుతోంది. వర్షం వస్తే ఉరుస్తోంది. వర్షపు నీటితో రికార్డులు, విలువైన మందులు తడిచిపోతున్నాయి. పశువైద్యశాలకు సంబంధించిన మందులు వచ్చిన దాచడానికి అవసరమైన గదులు లేవు. కిటికీలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఈ ఏడి కార్యాలయం పరిధిలో వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాలు ఉన్నాయి.

**ప్రతిపాదనలు బుట్ట దాఖలాలు...** వెదురుకుప్పం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం అన్ని వసతులున్న సొంత భవన వసతి ప్రతిపాదనలు కార్యరూపం దాల్చకుండా బుట్ట దాఖలాలవు తోంది. గత పాలకులకు పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని పాడి రైతులు అంటున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా సొంత భవన వసతికి మోక్షం కల్పించాలని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పలువురు భావిస్తున్నారు.

**వసతులు లేని మాట నిజమే**
**డా.రూపసుందరి, ఏడి, వెదురుకుప్పం**

ప్రస్తుతం నడుస్తున్న ఏడీ కార్యాలయం వసతులు లేని భవనంలో ఉన్న మాట నిజమే. ఏడి కార్యాలయం పరిధిలో ఆర్కేయం పురం, వెదురుకుప్పం, కొత్తపల్లి మిట్టలోని పశు వైద్యశాల భవనాలు అధ్వానంగా ఉన్నాయని, వీటికి కొత్తభవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే భవన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఏడి వివరించారు.

# 16 కోర్టు భవనాల సముదాయానికి భూమి పూజ చేసిన భారత ప్రధాన న్యాయమూర్తి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న 16 కోర్టు భవన సముదాయానికి ఆదివారం పునాదిరాయి వేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, భవన నిర్మాణాల ప్రదేశానికి చేరుకున్న భారత ప్రధాన న్యాయమూర్తికి ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు సముదాయాలు ఆసుపత్రుల్లా పనిచేయాలని నేను ఎప్పటి నుంచో చెబుతున్నాని, ఆసుపత్రికి వెళ్లిన రోగికి మొదట ప్రాథమిక చికిత్స అందించినట్లే, కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తికి కూడా భద్రత న్యాయం లభిస్తుందనే నమ్మకం కలగాలన్నారు. ఈ బాధ్యత బార్ బెంచ్ రెండింటి పై సమానంగా ఉంటుందన్నారు. ఈ కొత్త న్యాయస్థాన సముదాయం కూడా "న్యాయ దేవాలయం"గా మారాలని నేను కోరుకుంటున్నానని, ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తి న్యాయం పొందిన ఆనందంతో వెళ్లాలన్నారు. తిరుపతి బార్ కు ఉన్న మేధస్సు, చారిత్రాత్మక వారసత్వం, మేధో





సంపత్తితో మరింత వికసించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తు 50-100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని న్యాయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నానన్నారు. దేశం అభివృద్ధిచెందుతోందని, జనాభా పెరుగుతోందని, పట్టణీకరణ వేగంగా జరుగుతోందని, భవిష్యత్తులో న్యాయ మౌలిక సదుపాయాల కోసం పెద్ద భూభాగాలు లభించడం కష్టతరం కానున్న నేపథ్యంలో దూరదృష్టితో ఆలోచించి భూమిని కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ఈ కోర్టు సముదాయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ భవన సముదాయం సమయానికి పూర్తవుతుందని నాకు పూర్తి విశ్వాసం ఉందని, మళ్లీ తాను శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించడానికి వచ్చినప్పుడు, ఈ న్యాయ సముదాయం విజయవంతంగా పనిచేస్తుండడం చూసి గర్వపడతానన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చిఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్య, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ దొనాది రమేష్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు కుంచం, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ టి.సి.డి. శేఖర్, డిఐజీ షిమోజి బాయ్, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి అరుణ సారిక, అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, తిరుపతి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.గజేంద్ర, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి ఆర్టీవో రామ్మోహన్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ వాదులు, అధికారులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో ఎదిగి జీవితంలో స్థిరపడాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి, క్రమశిక్షణ ఉన్నత విలువలతో ఎదిగి జీవితంలో స్థిరపడాలని నలంద హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లిలోని నలంద హైస్కూల్ ఫేర్వెల్ డే ఆదివారం ఘనంగా నిర్వహించి పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి, డైరెక్టర్ ఓ.ఆనంద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదివి తమ కలలను సహకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి నూటికి నూరు శాతం మార్కులతో విజేతలుగా నిలవాలన్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణ కష్టపడినప్పుడు వంటి సద్గుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని తెలిపారు. సమయాన్ని వృధా చేయకుండా తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించి చేరుకోవాలన్నారు. నిరంతరంగా శ్రమించి అత్యధిక మార్కులను సాధించాలని ఆకాంక్షించారు. జూనియర్ విద్యార్థులు ఆటపాటల నృత్యాలు ప్రదర్శించి అలరించారు. తమ సీనియర్లకు కృతజ్ఞతలు తెలిపి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో నలంద హైస్కూల్ అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై ప్రస్తుత ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీలు, విద్యాసంస్థలు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని జాగ్రత్తలు వివరించారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్, కేవైసీ అప్‌డేట్ పేరుతో పంపించే ఫేక్ లింకులు, ఓటీపీలు బ్యాంకు వివరాలు సేకరించే మోసాలు, ఫేక్‌లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీములు, పార్ట్ టైం జాబ్ ఆఫర్లు వంటి పలు రకాల సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుండి వచ్చే వీడియో కాల్స్, లింకులు, యాప్ డౌన్‌లోడ్స్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఏ పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకుఖాతా వివరాలు, పాస్‌వర్డులు, ఆధార్ నంబర్లు ఇతరులతో పంచుకోవద్దని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. తక్షణ స్పందన వల్ల మోసపోయిన మొత్తాన్ని ఫ్రీజ్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, బ్యాంకు అధికారులు ఇతర సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని మోసపూరిత లావాదేవీలపై వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు యువత లక్ష్యంగా మోసాలు జరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు పరస్పరం సమాచారం పంచుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు మోసపోకుండా కాపాడటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ సైబర్ నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.





## తింటే ఉంటామా..?

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారో తెలియని పరిస్థితి ఉంది. ఆర్భాటం తప్ప కల్తీని అరికట్టడం లేదని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. వి.కోట పట్టణంలో కాలం చెల్లించిన ఆహార పదార్థాలు లభించడంతో కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తు అడపాదపా తప్పపుడ్ ఆహార భద్రత తనిఖీలు నామమాత్రమే అని చెప్పాలి. హోటళ్ల నిర్వాహకుల దురాశ. ఫుడ్స్టాల్స్, హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు వి.కోట పట్టణ కేంద్రమైన వి.కోట ఉన్నాయి. వినియోగదారులను ఆకట్టుకునేందుకు వివిధ రకాల ఆహార పదార్థాలు తయా రు చేస్తుంటారు. కొందరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ సంపాదించాలనే దురాశతో నాసిరకం పదార్థాలు, కల్తీ నూనెతో వంటలు చేస్తున్నారు. వండిన ఆహారపదార్థాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు, రుచి, వాసన కోసంప్రమాదకర రసాయనాలు వినియోగిస్తున్నారు. ఫార్మాల్డీహైడ్ వంటి కెమిల్స్ వినియోగించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. బ్రాండెడ్ నూనెకు బదులుగా లూజ్ ఆయిల్ వాడుతున్నారు. అల్లంవెల్లుల్లి పేస్ట్, ఆలుగడ్డలు, పిండి తదితర పదార్థాల్లో అసలు నాణ్యత అనేది వెతికినా కనిపించదు. ఎక్కువ లాభాల కోసం కస్టమర్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కలుషిత ఆహారానికి బలవుతున్న ప్రజలు. తాజాగా నగరంలో ఉన్న హోటళ్లలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కుళ్లిన మాంసం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలకు రంగులు వేసి చేసి సర్వ్ చేయడం పరిపాటిగా మారింది. పట్టణంలోని పలు హోటళ్లను పరిశీలిస్తే అపరిశుభ్రత తాండవిస్తోంది. ఇక కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కేవలం 80 నుండి 100 రూపాయలకే బిర్యానీ అంటూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రజలు ఎగబడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని రోగాల బారిన పడ్డ జంతువుల మాంసాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, రంగులు, రుచులు జోడించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారాన్ని చూస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఫుడ్ పాయిజన్కు కారణమైన రెస్టారెంట్ ముందు ఎప్పుడూ రుచుల కోసం పాకులాడే భోజన ప్రియుల రద్దీ కనిపిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకుని హోటల్ యాజమాన్యం నాణ్యత లేని నూనెలు,కాలం చెల్లిన పదార్థాలు, రోగాల బారిన పడ్డ జీవుల మాంసంతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఫుడ్ పాయిజన్ ఘటన 2న చోటు చేసుకున్నా ఇప్పటి వరకు హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తీసుకుంటారన్న నమ్మకం కూడా లేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి హోటళ్లపై దాడులు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

## బీఆర్ నాయుడుపై దుష్ప్రచారం తగదు

### అవినీతి భాగోతం బయటకు వస్తుందని వైసీపీ డ్రామాలు

### ఫేక్ వీడియోలతో ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : ఆనంద్ గౌడ్ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిత్యం శ్రీవారి సేవలో ధరిస్తూ ఆధ్యాత్మిక భావనలో మెలుగుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుపై వైసిపి అరాచక శక్తులు దుష్ప్రచారం తగదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో వైసిపి నేతలు టీటీడీలో చేసిన అవినీతి భూగోతాలు బయటకు వస్తున్నాయని ఫేక్ వీడియోలతో వైసీపీ సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారలో చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ టిటిడి చైర్మన్‌గా బిఆర్. నాయుడు హుందాక వ్యవహరిస్తున్నారని, కావాలనే ఆయనపై బురద చల్లాలని ఉద్దేశంతో కొంతమంది ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి ఆయన గౌరవానికి భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న ఇటువంటి వారిని గుర్తించి వెంటనే రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి బిఆర్ నాయుడు స్థాయిని దిగజార్చాలని కుట్ర పన్నారని, ఎంతో హుందాగా దేవుడు సేవలో ఉన్న వ్యక్తిపై నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక ఈ విధమైన చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నారని వాపోయారు. వైకాపా హయాంలో టిటిడి చైర్మన్ మెల్లగా పనిచేసిన వ్యక్తులు పూర్తిగా అవినీతిలో కురుకుపోయి ఇప్పుడు బిఆర్ నాయుడుపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. వైకాపా నేతల అవినీతి బాగోతాలను పక్కదారి పట్టించేందుకే ఇటువంటి ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం మొదలుపెట్టారని, ఎన్ని కుట్రలు చేసినా వైకాపా నేతల చేసిన అవినీతి భాగవతలకు శిక్ష తప్పదని ఒక ప్రకటనలో హెచ్చరించారు.



# నాదెండ్ల మనోహర్‌కి వీడ్కోలు పలికిన అంజూరు చక్రధర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణం అవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పిఎసి చైర్మన్, నాదెండ్ల మనోహర్‌ని, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, తిరుపతి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలకడం జరిగింది.

# నేడు "డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి"

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం 2వ తేదీన) ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది.ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు,నెల్లూరు,కడప, అన్నమయ్య,కర్నూలు,నంద్యాల, అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు.ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

# సర్కిల్ స్థాయిలో నూ డయల్ యువర్ ఎస్ఈ

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం॥ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ కింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979 నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 9440817449 కడప: 08562242457 కర్నూలు: 7382614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది.



# రేషన్ షాప్ తనిఖీ చేసిన ఎంపీపీ

**– తనిఖీపై ప్రజల ప్రశంసలు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని సి.బండపల్లి గ్రామంలో ఉన్న రేషన్ షాప్‌ను గుడిపాల ఎంపీపీ గోల్ల హరిప్రసాద్ చౌదరి, మాజీ ఎంపీపీ దీపశ్రీ అనిల్ చౌదరి తదితరులు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ కళావతి కలిసి నిత్యావసర సరుకుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ తనిఖీపై తహసీల్దార్ శ్రీనివాసులు వివరణ కోరగా, రేషన్ షాప్‌లో సరుకుల పంపిణీ, తూకం విధానం, డీలర్ హాజరు వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన వివరాలు అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా, తూకం సరిగా వేస్తున్నారా, సమయానికి డీలర్ అందుబాటులో ఉంటున్నారా అనే అంశాలపై ఎంపీపీలు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన గ్రామ ప్రజలు, "మాకు రేషన్ డీలర్ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు ఇస్తున్నారు" అంటూ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే నాయకులని ప్రశంసించారు. తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి దిశగా సాగుతున్న కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని, ఎమ్మెల్యేగా గురజాల జగన్మోహన్ మళ్లీ ఎన్నుకుంటామని మనస్ఫూర్తిగా ఎంపీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఏకాంబరం, సుబ్రహ్మణ్యం, హరీష్, మండల నేతలు చందు రెడ్డి, మునిరత్నం యాదవ్, దొరబాబు యాదవ్, యువత అధ్యక్షుడు చల్లా సురేష్, ఆన్బూ, నిత్యానంద యాదవ్, హరి, నాగరాజు యాదవ్, కార్తి, పార్థి పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన

**పలమనేరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు.వివిధ ప్రాంతాలకు చెందినమహిళలు పురుషులు 53 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు30 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులోచెన్నై శంకర్ నేత్రాలయంకు తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందన్నారు.ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్, తట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ట్రెజరర్ ఏరు గుత్తి బాలాజీ, ఉపాధ్యక్షులు చిదంబరం బాబు, టి.కే షణ్ముగం, నాగరాజ్,క్లబ్ నెంబర్లు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే అమర్



పలమనేరు మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని వివరించారు.అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిడమే గాక, 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు సైతం అందించిందన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసి గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడీ సెంటర్ కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు.ఇక అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోందని ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు




తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. యూత్ హాస్టల్లో మన సంస్కృతి ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ విజేతల అవార్డుల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరసారత్నం, ఉయ్ సపోర్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీసా బేగం హాజరై మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. చదువును ఇష్టంతో చదవాలని, తాము లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బలవంతంగా చదివించకూడదన్నారు. పిల్లల ఇష్టానుసారంగా వాళ్లు చదవాలనే కోర్సులను చదివేలా చూడాలన్నారు. లేని పక్షంలో ఎంతోమంది విద్యార్థులు నేడు బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీయస్, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పలు భాషలు నేర్చుకోవడంతో ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తో పాటు వివిధ దేశాల భాషలు కూడా నేర్చుకోవడంలో భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. తన కుమారుడు జర్మనీ భాష నేర్చుకొని నేడు జర్మనీలో డాక్టర్ గా సేవలందిస్తున్నాడని తెలిపారు. అనంతరం నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.మస్తానమ్మ, చల్లా లత, మన సంస్కృతి సంస్థ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర స్వామికి తొలి పూజ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సీకే బాబు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రజకుల ఆరాధ్య దైవం శ్రీ వీరభద్ర స్వామి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఆయన కుమారుడు సి కె సాయి కృష్ణారెడ్డి తొలి పూజ నిర్వహించారు. ఆదివారం నగరం లోని స్థానిక గంగినేని చెరువు సమీపంలో కొలువుదీరిన శ్రీ వీరభద్ర స్వామికి





రజక కులస్తులు ఉబ్బ దేవరను నిర్వహించి మైలారు పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఆయన కుమారుడు సి.కే సాయి కృష్ణారెడ్డి విచ్చేసి స్వామివారికి తొలి హారతిని ఇచ్చారు. అంతకు మునుపు ఆలయ అర్చకులు, నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుకు ఆయన కుమారుడుకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సురేష్, కుట్టి, సూరి, వెంకటేష్ ,శ్రీహరి, చిట్టిబాబు, సుబ్రమణి, సునీల్, వినయ్, విజయ్, బుజ్జి తదితర రజక కులస్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేతలు కోసం మహేశ్వరి సిల్క్, నూలు డిపో' ప్రారంభం

**: ఎమ్మెల్యే కుకుగొండ్ల రామకృష్ణ**



**వెంకటగిరి, మేజర్ న్యూస్:** చేనేత కార్మికుల సంక్షేమానికి మరొక ముందడుగు పడింది. పట్టణంలో 'మహేశ్వరి సిల్క్ అండ్ నూలు డిపో'ను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శ్రీ గంగోటి నాగేశ్వరరావు , నియోజకవర్గం పరిశీలకులు జన్ని రమణయ్య, కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వెంకటగిరి అంటేనే చేనేతకు పట్టుకోమ్మ. మన నేతన్నల నైపుణ్యం ఖండాంతరాలు దాటింది. అయితే ముడిసరుకు ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేసారు. పెట్టుబడి భారంతో పాటు సరైన ఆదాయం లేక అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయి" అని వివరించారు.రాయితీలతో నాణ్యమైన పట్టు సరఫరా ఈ డిపో ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీలతో పాటు నాణ్యమైన పట్టు, నూలు నేరుగా కార్మికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.దళారుల ప్రమేయం లేకుండా తక్కువ ధరకే ముడిసరుకు లభించడం వల్ల నేతన్నల లాభాలు పెరిగే అవకాశముందని తెలిపారు.రాబోయే రోజుల్లో చేనేత కార్మికుల అభ్యున్నతికి మరిన్ని పథకాలు, సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఛైర్మన్, రాష్ట్ర చేనేత డైరెక్టర్, పట్టణ రూరల్ అధ్యక్షులు, శ్రీకాళహస్తి దేవస్థాన సభ్యురాలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ పట్టణ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, పట్టణ చేనేత ప్రముఖులు, పట్టణ యువత, మహిళా, పట్టణ చేనేత కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అన్నదానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి మాజీ ఎమ్మెల్యే దివంగత మన్నూరు వెంకటరమణ 79వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రుయా ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు కపిల తీర్థం సమీపంలోని వెంకటరమణ ఘాటులో ఆయన సమాధికి నివాళులర్పించారు. వెంకటరమణ తిరుపతి ఎమ్మెల్యేగా చైర్మన్‌గా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజాసేవలను పలువురు నాయకులు కొనియాడారు. వెంకటరమణ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు, ఆశయాలు ఎప్పటికీ మన వెంటే ఉంటాయని పలువురు పార్టీ నేతలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు తెరని జయరామిరెడ్డి, కొలకలపూడి సుబ్రహ్మణ్యం, బి ఎల్ సంజయ్, మస్తాన్ నాయుడు, కృష్ణ యాదవ్, మస్తాన్ నాయుడు, సింగంశెట్టి సుబ్బరామయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, శంకర్ యాదవ్, గంగులయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీ శ్వర స్వామి ఆలయంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోష కాల పూజ, విశేష అభిషేకములు, అలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు గిరి ప్రదక్షిణ లో పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

## పేటలో ' కార్డన్ సెర్చ్ , 8 బైకులు స్వాధీనం..





**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు జామున నాయుడుపేట డిఎస్పి ' చెంచుబాబు, సిఐ మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై అజయ్ కుమార్ పర్యవేక్షణలో సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని సూళ్లూరులో విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ యొక్క ఆపరేషన్ లో బాగంగా సూళ్లూరు గ్రామంలో ఇళ్ళను సమగ్రంగా తనిఖీ నిర్వహించారు . ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులను మరియు చట్టవిరుద్ద కార్యాకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ లో బాగంగా తరుచూ ఇలాంటి తనిఖీలు కొన సాగుతుంటాయని అన్నారు. గంజాయి , విక్రయించిన, సేవించిన వారిపై చర్యలు చెప్పవని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో శ్రీ హరి కోట ఎస్సై, సూళ్లూరుపేట ఎస్సై 2 రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## రాళ్ళబూదుగూరు లో సాయిరాం యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు లో సాయిరాం యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా పిఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని.ప్రతి ఒక్కరు చదువుతో పాటు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని పిలుపునిచ్చారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ మొదటి బహుమతి కిరణ్ బ్రదర్స్ రూ 20,000 అందుకొన్నారు నగదు బహుమతి రాళ్ళబూదుగూరు చెందిన గణేష్ స్పాన్సర్ చేశారు. 2వ బహుమతి ఆర్గనైజర్ టీం గెలుపొందగా రూ. 10,000 టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ టిడిపి నేత చంద్రశేఖర్ అందించారు. 3వ బహుమతి ఈటిటి బ్లాక్ కేజిఎఫ్ గెలుపొందగా రూ. 5000, ట్రోఫీని సాయి రామ్ యూత్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రెస్కో డైరెక్టర్ బసవరాజ్ , శ్రీనివాస్ రెడ్డి , పి ఎం రాము గోపీనాథ్,భాస్కర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నెలవల కుటుంబంపై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నాం : తిరుమూరు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ, మరియు ఆమె కుటుంబం పై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ' దేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుమూరు సుదాకర్ రెడ్డి, . ఆదివారం సూళ్లూరుపేట ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ముఖ్య మంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె కుటుంబం కొంత మంది ఓర్వ లేక నిలవల కుటుంబం పై అసత్య ప్రచారాలు చేపిస్తు న్నారని ఆలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**పార్టీకి ఆముగ్గురే బి మాబలం : ఛైర్మెన్ ఆకుతోట రమేష్**

తెలుగు దేశం పార్టీ అధికారం లేనప్పుడసూళ్లూరు పేట నియోజిక వర్గం తెలుగు దేశం పార్టీ కేడరని అన్ని రకాలుగా ఇబ్బంది పడ్డాం అలాంటి సమయంలో గంగా ప్రసాద్ చొరవతో నెలవల సుబ్రమణ్యం ను నియోజక వర్గం ఇన్ చార్జీగా రావడంతో పార్టీ కేడర్ కి ఒక ధైర్యం వచ్చింది అని అన్నారు. అనంతరం ఎన్నికల్లో నెలవల విజయ శ్రీ కి అదిష్టానం అవకాశం కల్పించడంతో ఆమె గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి బారీ మెజార్టీతో గెలుపించుకోవడం జరిగిందని ఆయన



అన్నారు. ఈ ముగ్గురు నాయకుల బలంతో నియోజక వర్గం అభివృద్ధి పదంలో ఉందని దీన్ని చూసి ఓర్వలేక నెలవల కుటుంబం పై తప్పుడు సమాచారం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సూళ్లూరుపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేసి చూపిస్తున్నారని అన్నారు. కథనాలను ప్రచురించడం సరైన పద్ధతి కాదని, అలాగే చేసి ఉంటే నిరూపించాలని తెలిపారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట రూరల్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, తడ మండల అధ్యక్షులు సెల్వం, దొరవారి సత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, రైతు సేవా సంఘం చైర్మన్ ఏజీ కిషోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పళని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగా విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలోని యోగా విజ్ఞాన విభాగం ఆధ్వర్యంలో ఎం.ఎస్.సి. (యోగా థెరపీ) బి.ఎస్.సి.యోగా విద్యార్థుల కోసం ఆదివారం యోగ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. విభాగాధిపతి డా. తపన్ కుమార్ ఘడేయి, వైస్–చాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, డీన్ అకాడమిక్ వ్యవహారాలు ప్రొ.రాజ్నికాంత్ శుక్లా దర్శన్ డీన్ ప్రొ.విష్ణుభట్టాచార్యులు అనుమతితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యటన విజయవంతం కావాలని ప్రయాణానికి ముందు సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించి దైవ అనుగ్రహం ఆశీస్సులు పొందారు. వర్సిటీ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ పర్యటన పిచ్చాటూరు డ్యామ్, అర్రే జలపాతం, నారాయణవనం నగిరి ప్రాంతాలను సందర్శించారు. సహజ వాతావరణంలో అనుభవాత్మక అధ్యయనాన్ని విద్యార్థులకు అందించి, పర్యావరణ అవగాహనను పెంపొందించి యోగ జీవన విలువలను ప్రోత్సహించి విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడమే ముఖ్య లక్ష్యంగా ఈ పర్యటన సాగింది. అధ్యాపకుల పర్యవేక్షణలో క్రమశిక్షణ, భద్రతా చర్యలతో పర్యటన చేపట్టారు. 18 మంది బాలురు, 25 మంది బాలికల విద్యార్థులు పాల్గొన్నారు. డా.ఆర్.లక్ష్మీ నారాయణ, డా.టి.శివ కుమార్, డా.లోకేశ్ కే.సి.ఎస్., డా.రాహుల్ కుమార్ శర్మ, డా.సరిథ, మౌనిక హాజరయ్యారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విద్యాపరంగా, ఉల్లాసభరితంగా స్మరణీయంగా మార్చారు.





## రూ 4 కోట్లతో మోడ్రన్ గ్రానైట్ ఫ్యాక్టరీ ఏర్పాటు

**– ఏపీఐఐసీ డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్ కుమార్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మహాలక్ష్మి ఎక్సిమ్స్ పేరిట, కుప్పంలో ఆదివారం 4 కోట్లరూపాయలతో మోడ్రన్ గ్రానైట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రారంభోత్సవంలో ఏపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ని స్థాపించిన పైనాసి బాలక్రిష్ణని అభినందిస్తూ... కుప్పం నివాసిగా వుంటూ, ఎన్నో ఏళ్లుగా వివిధ ప్రాంతాల్లో గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తూ ,ఆ అనుభవంతో, స్వయం కృషితో ఇప్పుడు స్థానికంగానే కుప్పంలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఫ్యాక్టరీ కార్యకలాపాలకు,మరింత విస్తృత పరచడానికి అన్ని రకాలుగా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.ప్రధానంగా ,యువత మార్కెట్ లో వున్న అవకాశాలను అవగాహన చేసుకొని పరిశ్రమల ఏర్పాటు కు ముందుకు రావాలని అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు... త్వరలో "ఒన్ ఫ్యామిలీ – ఒన్ ఎంట్రప్రూనర్ " సంబంధించి అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఫ్యాక్టరీ యజమాని బాలక్రిష్ణ మాట్లాడుతూ... తమ ఫ్యాక్టరీలో కటింగ్, లైనింగ్, పాలిష్ కు సంబంధించి ఆధునిక సౌకర్యాలు కలిగి వున్నాయని , ప్రస్తుతం 40 మందికి ఇందులో ఉపాధి కల్పిస్తున్నామని, భవిష్యత్తు లో మరింత విస్తృత పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జెకె సంతోష్,, రెస్కోడైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ ఆస్తులపై అక్రమ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోండి



పుత్తూరు మేజర్‌న్యూస్ : పుత్తూరు రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో గేట్ పుత్తూరు చర్చ్ కాంపౌండ్ వద్దఉన్న సర్వే నెం.238/3 (విస్తీర్ణం 5.28 ఎకరాలు) క్రైస్తవ ఆస్తిగా రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా నమోదై ఉండగా, అక్రమంగా డాక్యుమెంట్ నమోదు చేసి ఆస్తిని అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నం జరుగుతోందని ఎస్ఏఎల్ఎస్ చర్చి సంఘం సభ్యులు తెలిపారు. ఈ క్రైస్తవులకు చెందిన భూములను కాపాడాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పలుకుబడితో అరుణ్ కుమార్, దినకర్ బాబులు రెండు వర్గాలుగా ఏర్పడి ఇతరలుకు ఈ స్థలాన్ని విక్రయించాలని చూస్తూ వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ స్థలం క్రైస్తవులకు చెందిన భూమి అని, ఈ భూమిలో కుల మతాలకు తావులేకుండా ఆట స్థలంలో అన్నీ వర్గాల పిల్లలు ఆడుకుంటూ వున్నారని తెలిపారు. చర్చి ప్రతినిధులకు తెలియకుండానే కొంతమంది వ్యక్తులు మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఆస్తిని హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డాక్యుమెంట్ నెం.23724/2012 పూర్తిగా మోసపూరితమైనదిగా పేర్కొంటూ, ఆ సర్వే నంబర్‌పై ఇకపై ఎలాంటి డాక్యుమెంట్లను కూడా అంగీకరించకూడదని కోరారు.ఈ విషయమై జిల్లా రిజిస్ట్రార్, తుడా అధికారులు అప్రూవల్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని, పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కూడా ఇక్కడ ఎవ్వరూ ప్లాట్లు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కె . ఏకాంబరం (యాకోబు), డి . మోహన్, సురేష్, శ్యామ్, రాజేశ్వరి, ప్రకాష్, బాబు, జై శంకర్ తదితరులున్నారు. ఈ వ్యవహారంలో అవసరమైన చర్యలు తీసుకోకపోతే, విషయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, అలాగే తాడేపల్లిలోని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్‌కు నోటీసుగా పంపుతామని వారు స్పష్టం చేశారు. క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కోసం తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు.

# తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం





తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో తిరుమల చినజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# పలువురికి నివాళులర్పించిన గూడూరు ఎమ్మెల్యే పాశం

వాకాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పలువురికి నివాళులర్పించారు. మొదటిగా మండల పరిధిలోని ముట్టెంబాక గ్రామానికి చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇన్పుట్ ఎడిటర్ మారంరెడ్డి శ్రీహరి రెడ్డి తండ్రి మారంరెడ్డి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మారం రెడ్డి శ్రీహరి రెడ్డిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ముట్టెంబాక గ్రామపంచాయతీలోని మాజీ సర్పంచ్ పి జయమ్మ ఇటీవల మరణించి నందున ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి పార్టీకి సేవలందించిన మాజీ సర్పంచ్ జయమ్మ మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీ ఎప్పుడు వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దోసకాయల కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ఉచ్చూరు ప్రసాద్ రెడ్డి , దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, దయాకర్, అరుణ్ ,మాజీ జెడ్పిటిసి బత్తిన ప్రమీల, టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# రీసర్వే కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి :తహశీల్దార్

ఐరాల, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో రైతులు భూ సమస్య పరిష్కార నిమ్మితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రిసర్వే కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐరాల మండల తహసీల్దార్ యం.లోకేశ్వరి తెలిపారు. ఐరాల మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అందులో 3 రెవెన్యూ గ్రామాలలో రిసర్వే పూర్తి అయిందని మిగిలిన 15 రెవెన్యూ గ్రామాలలో రిసర్వే ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. 2024 సంవత్సరం 8 రెవెన్యూ గ్రామంలో రిసర్వే సక్రమముగా నిర్వహించకపోవడంతో భూ సమస్యలు ఆదికమైందని దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడి అసంతృప్తికి గురయ్యారన్నారు. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్య పరిష్కారం కోసం రిసర్వే కార్యక్రమాన్నిఅమలు చేస్తుందని చెప్పారు. జాయింట్ పట్టాభూములు, అన్నదమ్ములు భూములు, వంటి భూసమస్యలు ఈ రిసర్వే ద్వారా ఇరువర్గాలతో చర్చించి పరిష్కారం చేసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్ ఇచ్చింది. ఆ యాప్ ద్వారా రైతులు పిలిపించి ఆన్లైన్ ద్వారా మార్పులు చేర్పులు సరిదిద్దుకొన్న తరువాతనే పట్టదారుని పాసు పుస్తకాలు మంజూరు చేస్తారని అన్నారు. కోర్టులో ఉన్న భూసమస్యల మినహా మిగిలిన భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులో, ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమంలో వచ్చిన భూ సమస్యల ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి రిసర్వేలో భూసమస్య పరిష్కారం చేస్తామన్నారు. రీసర్వే అయిన వెంటనే రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని తహిశీల్ధార్ యం.లోకేశ్వరి తెలియజేచారు.



# రేపు చంద్రగ్రహణం కారణంగా టీటీడీ స్థానికాలయాల మూత

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని టిటిడి స్థానికాలయాలను మార్చి 3వ తేది మూసివేస్తారు. తిరిగి మార్చి 3వ తేది రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. మార్చి 3వ తేది మంగళవారం మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీనివాస ఆలయాలను మంగళవారం ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 తెరిచి, శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం రాత్రి 9 గంటలకు సర్వదర్శనానికి అనుమతిస్తారు. శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని శ్రీకోదండ రామస్వామివారి ఆలయం, అప్పలాయ గుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి, కార్వేటి నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి, నాగలాపురంలోని శ్రీ వేదనారాయణ స్వామి, బుగ్గలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, సత్రవాడలోని కరివరదరాజ స్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసి, రాత్రి 7:30 గంటలకు తెరుస్తారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తదితర సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం, వాయల్పాడులోని పట్టాభిరామస్వామి ఆలయం, కోసువారిపల్లిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసే రాత్రి 7:30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

# శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి





తిరుమల, మేజర్‌న్యూస్: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుర్యకాంత్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తుల బృందంతో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి ఆలయ అర్చకులతో కలిసి మేళతాళాల నడుమ, వేద మంత్రోచ్ఛారణతో సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించి శేషవస్త్రంతో సత్కరించారు.అనంతరం టీటీడీ చైర్మన్, ఈవోలు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయాలి : ఎంపీపీ

**- సుపోషిత్ గ్రామపంచాయతీ అభియాన్ కు నెల్లుట్ల వారి పల్లి గ్రామపంచాయతీ ఎంపిక**

**- రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి**

**- గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం**





**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి అన్ని శాఖల అధికారులతో చర్చించారు. అలాగే చంద్రగిరి ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ ప్రదీప మాట్లాడుతూ సుపోషిత్ గ్రామపంచాయతీ అభియాన్ కు నెల్లుట్లవారి పల్లె గ్రామపంచాయతీ ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. దేశంలోనే పోషకాహార లోపం లేని భారత్ దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామపంచాయతీ 26-12-2024 న సుపోషిత్ గ్రామపంచాయతీ అభియాన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నెల్లుట్లవారి పల్లె గ్రామపంచాయతీ ని పోషకాహార లోపం లేని గ్రామపంచాయతీగా తిరుపతి జిల్లా నుండి ఎంపిక చేశారని అని అన్నారు. దీనికి సహకరించిన సర్పంచ్, అన్ని శాఖల అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు ఆయా లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా తల్లి తండ్రి లేని పిల్లలకు కేంద్ర ప్రభుత్వం రూ 4 వేలు ప్రతి ఏడాది అందజేస్తుందన్నారు. గతంలో చిన్నగొట్టిగల్లు మండలంలో 20 మంది పిల్లలకు ఈ పథకాన్ని అందించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలు ఉంటే వారికి కూడా మిషన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన రైతులకు మాత్రమే భవిష్యత్తులో ప్రధానమంత్రి కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలంలో 7800 మంది రైతులు విశిష్ట రిజిస్ట్రేషన్ నెంబర్ ను నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన 755 మంది రైతులు ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోలేదని, వారు కూడా వెంటనే రైతు సేవ కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ నెంబర్ ను నమోదు చేసుకోవాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రా మాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూసుకుంటామన్నారు. బత్తిన వారి పల్లెలో త్రాగునీటి సమస్య ఉందని ఎంపీటీసీ నిర్మల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. సర్పంచుల పదవీకాలం త్వరలో ముగుస్తుండటంతో వారికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూప, సింగల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీడీవో గిడ్డయ్య, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఎస్ఐ కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మీ, ఉద్యానవన శాఖ అధికారి ఆసియా, ఏపీఎం సిద్ధరామయ్య, ఏపీవో భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది

**- టిడిపి అధ్యక్షులు రమేష్ రాజు**



**విజయపురం, మేజర్ న్యూస్:** గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. టిడిపి అధ్యక్షులు రమేష్ రాజు పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలోని ఆదివారం విజయపురంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి, కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకొని జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టింది.58,204 మంది అంగన్వాడి వర్కర్లు, సూపర్వైజర్లు బ్లాక్, కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు మరింత వేగంగా సమర్థవంతంగా సేవలు అందుతున్నాయి. అంగన్వాడి కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసినగ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసింది, గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచింది. అంగన్వాడి సెంటర్ కు టీవీ,ఆర్వో లు టాయిలెట్ , టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టు , ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చాం. రాష్ట్రవ్యాప్తంగా5,000 మినీ అంగన్వాడి కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది.అలాగే కొత్తగా5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుంది. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం ముంజపాలెం పరిష్కరించింది. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంతవరకుఅమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి నెల 01వతేదీన వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగానే దివాళి చేసి వెళ్ళింది, వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని ఆయన తెలిపారు.

# ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు



**కుప్పం, మేజర్ న్యూస్:** మార్చి 1 అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ వెంకటేష్ , మండల అధ్యక్షులు ఎ కె రాజేష్ ఆధ్వర్యంలో కుప్పం నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులు అర్పించినారు.ఎస్సీ వర్గీకరణ హక్కు కోసం అహర్నిశలు పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రతి ఉద్యమం వెనుక అమరుల రక్తసాక్ష్యం ఉందని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ సాధనమే వారికి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని, రాజ్యాధికార సాధన వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప, రామకుప్పం మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు జయప్ప, మాదిగ యువసేన అధ్యక్షులు పాల ని, శంకర్ , సురేష్ పాల్గొని అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# అభివృద్ధి జ్ఞాపకాల మధ్య సర్పంచుల ఆఖరి సర్వసభ్య సమావేశం...

**- భావోద్వేగం గురైన సర్పంచులు - సర్పంచులకు గౌరవ సన్మానం**



**చిన్నగొట్టిగల్లు, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం శ్రీ శక్తి భవన్‌లో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి అధ్యక్షత వహించిన సమావేశం భావోద్వేగంతో సాగింది. చిన్నగొట్టిగల్లు మండలంలో సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆఖరి సాధారణ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని పంచాయతీల అభి వృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తూ, గత కొన్నేళ్లుగా చేపట్టిన పనులను సర్పంచులు స్మరించుకున్నారు. ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగమైన సర్పంచులకు ఇది ఆఖరి సమావేశం కావడం బాధగా ఉన్న మీరు చేసిన అభివృద్ధి శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలు పుట్టినప్పుడు నుంచి జరగనంత అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో మూడు సంవత్సరాల్లోనే జరిగిందని తెలిపారు. అందులో మనం భాగమవడం మన అదృష్టమని అన్నారు. రాబోయే తరాలకు కూడా మనం చేసిన అభివృద్ధిని గుర్తించుకుంటారని తెలిపారు. మనం చేసిన అభివృద్ధితో తిరిగి మనం మళ్లీ ఎన్నిక అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ స్వరూప మహేందర్ రెడ్డి, ఎంపీడీ వో, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు, సర్పంచులు విమల మోహన్, మాధవి ముని రామ్, శశి ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కుమారి, ధనలక్ష్మి సిద్ధరామయ్య, శంకర్ రెడ్డి, విజయ్, భోపాల్, కిషోర్ రెడ్డి, మనోహర్, నాగ చంచమ నాయుడు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని , మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందించిన సహకారాన్ని, తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకుంటూ పంచాయతీలను అభివృద్ధి పథంలో పరుగులు పట్టించిన గ్రామ మొదటి పౌరులు వారు చేసిన పంచాయితీ అభివృద్ధి , వారు లేవనెత్తిన సమస్యలు, వారు చూపిన పరిష్కారాలు, పంచాయతీకి వారు తెచ్చిన నిధులను గురించి గొప్పగా చర్చించుకుంటూ త్వరలో ముగియనున్న పదవీ కాలానికి ఆఖరి సర్వసభ్య సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. వారు సర్పంచులుగా నిలవడానికి, గెలవడానికి కారణమైన వారందరినీ గుర్తు చేసుకుని కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సర్వసభ్య సమావేశం అనంతరం సమావేశ మందిరంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# టిటిడిపై పగబట్టిన జగన్ ముఠా - తెలుగుదేశం నేత-డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల చేత పూజలందుకుంటూ, హిందువుల కోర్కెలు తీర్చే కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ధార్మిక సంస్థ అయిన టిటిడి పైన జగన్ ముఠా పగబట్టిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బి.ఆర్.నాయుడును వ్యక్తిగతంగా అప్రతిష్టపాలు చేసి, తద్వారా టిటిడి ప్రతిష్టను దిగజార్చాలన్న లక్ష్యంతో ఈరోజు కొందరు బి.ఆర్.నాయుడు పైన ఫేక్ వీడియోలు రిలీజ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. వైసిపి ప్రభుత్వ పాలనాకాలంలో టిటిడి ఛైర్మన్ లుగా పని వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి నాటి ఈవో ధర్మారెడ్డిలు తిరుమల - తిరుపతిలలో కొలువైయున్న దేవాలయాలలో సాగించిన అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజల ముందుకు తీసుకొని వచ్చారన్న కక్షతో ప్రస్తుత టిటిడి ధర్మకర్తల మండలిపైన జగన్ రెడ్డి ముఠా అనైతిక చర్యలకు పాల్పడుతూ, దుశ్చర్యలకు దిగుతున్నదని ఆరోపించారు. ఏఐ సాంకేతికతను వాడుకొని నకిలీ వీడియోలు, ఫోటోలను సృష్టించి టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పైన మానసికంగా దాడి చేసి, ఆయన యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం దుర్మార్గపు చర్య అని, ఇదేవిధంగా ఇటీవల సియం చంద్రబాబు నాయుడు పైన కూడా డీప్ ఫేక్ వీడియోలు సృష్టించి ట్రోల్ చేయడం వైసిపి వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీ భాస్కర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం

**- దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారి-2 గా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందుతున్న దోర్నాదుల భాస్కర్ ఆత్మీయ సన్మానం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగ విరమణలి పొందుతున్న దోర్నాదుల భాస్కర్ దంపతులకు పూలమాలలు వేసి, శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో శాలువా కప్పి ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు తొట్టంబేడు మండలం ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, ముని కృష్ణారెడ్డి, ఫజల్, మాలతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డిపాలెం వద్ద అదుపుతప్పిన కారు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వడ్డిపాలెం సమీపంలో నాయుడుపేట –పూతలపట్టు 71వ జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది.కడప నుండి చెన్నైకి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.కారులో ఉన్న పవన్ (38)ఆశ (33) స్వల్ప గాయల తో బయటపడ్డారు. సమాచారం అందు కున్న ఎస్సై దారం ఆదిలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలిం చారు. హైవే సిబ్బంది ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా భద్రతా చర్యలు చేపట్టారు.



## సూళ్లూరుపేట ఎమ్మెల్యే కుటుంబంపై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నాం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ, మరియు ఆమె కుటుంబం పై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని 'దేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుమూరు సుదాకర్ రెడ్డి, . ఆదివారం సూళ్లూరుపేట ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ముఖ్య మంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె కుటుంబం కొంత మంది ఓర్వ లేక నిలవల కుటుంబం పై అసత్య ప్రచారాలు చేపిస్తు న్నారని ఆలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### పార్టీకి ఆ ముగ్గురే మాబలం... చైర్మెన్ ఆకుతోట రమేష్

తెలుగు దేశం పార్టీ అధికారం లేనప్పుడసూళ్లూరు పేట నియోజిక వర్గం తెలుగు దేశం పార్టీ కేడరని అన్ని రకాలుగా ఇబ్బంది పడ్డాం అలాంటి సమయంలో గంగా ప్రసాద్ చొరవతో నెలవల సుబ్రమణ్యం ను నియోజక వర్గం ఇన్ చార్జీగా రావడంతో పార్టీ కేడర్‌కి ఒక ధైర్యం వచ్చింది అని అన్నారు. అనంతరం ఎన్నికల్లో నెలవల విజయశ్రీకి అదిష్టానం అవకాశం కల్పించడంతో ఆమె గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి బారీ మెజార్టీతో గెలుపించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ముగ్గురు నాయకుల బలంతో నియోజక వర్గం అభివృద్ధి పదంలో ఉందని దీన్ని చూసి ఓర్వలేక నెలవల కుటుంబంపై తప్పుడు సమాచారం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేసి చూపిస్తున్నారని అన్నారు. కథనాలను ప్రచురించడం సరైన పద్ధతి కాదని, అలాగే చేసి ఉంటే నిరూపించాలని తెలిపారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట రూరల్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, తడ మండల అధ్యక్షులు సెల్వం, దొరవారి సత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, రైతు సేవా సంఘం చైర్మన్ ఏజీ కిషోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పళని, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారు లు పాల్గొంటారని తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నా రు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధిం చిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైన ప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సఅప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంట పొలాల్లోని కాపర్ వైర్లు చోరీపై కన్నేసిన దొంగలు

### వరస చోరీలతో బంబేలుతున్న రైతులు

### రాత్రి సమయాల్లో పంటపొలాల వద్ద కాపు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పంట పొలాల్లోని వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న కాపర్ వైర్లు చోరీపై కన్నేసిన దొంగలు వరస చోరీలు చేపట్టడంతో ఆ పంట సాగుచేసే రైతులు బంబేలుతున్నారు. గత వారం రోజులు రెండుసార్లు పెనుమూరు మండలం పులిగుండు పరిసర ప్రాంతంలోని వ్యవసాయ పంట పొలాల వద్ద బోరు, స్టార్టర్ కు ఉన్న కాపర్ వైర్ల చోరీలు జరగడంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ శని వారం రాత్రి కూడా తమ పంట పొలాలలో మోటర్ నుండి స్టార్ట్ వరకు ఉన్న కాపర్ వైర్లను దొంగతనం జరిగిం దంటూ ఆదివారం ఉదయం పెనుమూరు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. స్థానిక రైతులు కథనం మేరకు వివరాలు ఉన్నాయి. పెనుమూరు మండలం గుంటుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మోహన్, తులసీ రామ్, మార్కొండారెడ్డి, రైతులకు సంబంధించి కాపర్ వైర్ల ను చోరీకి పాల్పడ్డారు. గ్రామ సమీపంలో పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ బావులు వద్ద పంట సాగు కు ఏర్పాటు చేసుకున్న బోరు, స్టార్టర్ల వద్ద ఉన్న సుమారు 30 మీటర్ల కాపర్ వైర్లను దొంగిలించారని సుమారు 25 వేల రూపాయలు పైగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. గత వారం రోజుల్లో క్రితం పట్టపగలు మిట్ట మధ్యాహ్నం చోరీ చేశారు. అయితే ఈసారి శనివారం రాత్రి వ్యవసాయ బావుల వద్ద మరోసారి కాపర్ వైర్లను చోరీ జరగడంతో రైతులు దొంగల బెడదతో బొంబేలు ఎత్తుతున్నారు. గ్రామాల పరిసర ప్రాంతాల్లో వరుస చోరీల వల్ల గ్రామాల్లో ఆరు బయట నిద్రించే వారు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. విషయమై ఆదివారం గ్రామస్తులు అంతా కలిసి పంట పొలాల వద్ద కాపు కావలసిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు ఆదివారం పోలీసులకు వినతి పత్రం చేశారు. ఇకనైనా పోలీస్ శాఖ అధికారులు స్పందించి తమ గ్రామ సమీపంలో చోరీలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత చర్యలు చేపట్టి తగు న్యాయం జరిపించాలని రైతులు కోరుతున్నారు.





## తిరుపతి జిల్లా క్రైమ్ విభాగం అదనపు పోలీసు అధికారిగా ఆర్ల శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా క్రైమ్ విభాగం అదనపు పోలీసు అధికారిగా ఆర్ల శ్రీనివాసులు ఆదివారం తన కార్యాలయంలో బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ఎస్పీ ఆయనకు అభినందనలు తెలియజేసి, జిల్లా పరిధిలో చోరి నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిశీలన, సైబర్ నేరాల నివారణ, మహిళలు మరియు దివ్యాంగుల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో అమలులో ఉన్న క్రైమ్ నిరోధక చర్యలు, నేరాల ధోరణులు, సున్నిత ప్రాంతాలు, ప్రాధాన్యత గల కేసులపై సమగ్ర అవగాహన పెంపొం దించుకొని సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మార్గదర్శ కత్వంలో క్రైమ్ విభాగంపై పూర్తిస్థాయి అవగాహన సాధించి, నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రజలలో భద్రతాభావం మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పారదర్శకంగా, సమర్థవంతం గా విధులు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

